RAJU PICTURES
రాజూ పిక్చర్స్ వారి..
రాజయోగం
డైరెక్షన్-స్క్రీన్‌ప్లే-ఎడిటింగ్: సంగీతం: నిర్మాత: నిర్వహణ:
సుబ్బరామదాస్ • సత్యం • వీర్రాజు • దోనేపూడి కృష్ణమూర్తి

సాంకేతిక నిపుణులు

— ० —

కథ, మాటలు, పాటలు	....	వీటూరి
సంగీతం	....	సత్యం
కెమెరా	....	కన్నప్ప
నృత్యం	....	కె. యస్. రెడ్డి
కళ, పబ్లిసిటీ	....	రామలింగం
రికార్డింగ్ & రీరికార్డింగ్	....	శేషాద్రి
శబ్దగ్రహణం	....	శ్యామన్న
ప్రోసెసింగ్	....	గోపీ (విక్రమ్ సినీలేబరేటరీస్)
దుస్తులు	....	అప్పారావు
మేకప్	....	వీర్రాజు, మాధవయ్య
స్టిల్సు	....	వెంకట్రావ్
స్టంట్సు	....	కె. మాధవన్
ప్రెస్ పబ్లిసిటి	....	గౌతమి (GEMS)
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్, అసోసియేట్ ఎడిటర్	....	జీవనరావు
సహకార దర్శకుడు	....	అంజిబాబు
స్టుడియో	....	విక్రమ్

కథా సంగ్రహము

ప్రచండసేన మహారాజుకు రత్నాంగి అనే భార్య, విజయ, సుగుణ అని కొడుకు, కుమార్తెలు ఉంటారు. ప్రజలకు మహారాజే దైవమని, తనను మించిన శక్తిలేదని, ప్రచండుడు నూరిపోశాడు. అలా మానవుని మించిన శక్తిలేదని; సర్వం తానని గర్వించే మహారాజుకూ దైవమే సర్వానికి కారణమని నమ్ముకున్న రత్నాంగికి-విధిమీద వాదం జరుగుతుంది. రత్నాంగి విధి వ్రాత చాలా గొప్పదంటుంది. 'విధి' గొప్పో - 'తాను' గొప్పో నిరూపిస్తానని మహారాజు భార్యా బిడ్డలను వేరుచేస్తాడు. విడిపోయిన భార్యా బిడ్డలు తలో దారి పడతారు.

"తనది ఒకేమాట; ఒకేబాట" అంటూ రాజు తన మేనల్లుని గొప్పవీరునిగాచేసి, తన రాజ్యానికి పట్టాభిషిక్తునిగా చేస్తానని తన చెల్లెలికి ప్రతిజ్ఞ చేస్తాడు.

రాకుమారుడు విజయ ఒక బెస్తవాడింటిలో సాగరయ్య పేరుతో పెరిగి పెద్దవాడవుతాడు. రాకుమార్తె సుగుణ ఒక నర్తకి ఇంటిలో రంజని పేరుతో పెరిగి పెద్దదై, నర్తకిగా పేరుగడించుకుంటుంది. భర్తవద్దనుండి దూరమైన రత్నాంగి పిల్లలను పోగొట్టుకొని వరహాలశెట్టి ఇంట్లో దాసిగా పనిచేస్తూ అష్ట కష్టాలూ పడుతుంది.

మేనల్లుడైన విక్రముడు విద్యాబుద్ధులు నేర్చుకొని తగిన సమర్థుడయ్యాడని మురిసిపోయాడు మహారాజు. కాని, వాడొక నీచుడుగా మార్తాడు.

ప్రచండసేన మహారాజు కొలువులో పోటీలలో గెలిచి, వీరుడుగా సాగరయ్య పేరు తెచ్చుకుంటాడు. ఆ వీరుడు తనకొడుకని తెలియకనే రాజు మెచ్చుకుంటాడతన్ని.

అదే కొలువులో అవకాశం లభించగా రంజని నాట్య ప్రదర్శన ఇస్తుంది. తనకూతురేనని తెలిసిని తండ్రి ఆమె నాట్య కౌశల్యానికి మెచ్చుకొని మర్యాదచేస్తాడు.

"తానొకటి తలిస్తే దైవమొకటి తలచా" డన్న సామెతగా మహారాజునే ఖైదుచేస్తాడు మేనల్లుడు విక్రముడు.

ఏనాడో తన బాధ్యతలను వదిలివెళ్ళిన మహామంత్రి మణి మంతుడు మహారాజును విడుదలచేసి రక్షిస్తాడు.

ఇక్కడనుండి తప్పించుకున్న మహారాజు అక్కడ అరణ్యంలో ఒక మునీశ్వరునివల్ల శాపంపొంది, మతి హీనుడై తిరుగుతాడు.

తన క్షేమం కోరిన తల్లి దుర్గాంబను తీర్థయాత్రలకు తరలింప జేస్తాడు విక్రముడు.

సాగరయ్య విక్రముని బారినుండి రంజనిని రక్షించి, తన తోబుట్టువేనని తెలియకనే ఆమెను సోదరిగా కాపాడుతూ ఉంటాడు.

తల్లీ, తండ్రీ, పిల్లలూ - అందరూ ఒకేచోట కలుసుకుంటారు. కాని ఒకరి నొకరు గుర్తుపట్టలేక పోతారు.

చివరికి సాగరయ్య విదర్భదేశానికి చక్రవర్తి ఔతాడు. అదేశపు రాకుమారిని వరిస్తాడు. దాసిగాఉన్న రాణి రత్నాంగి, వరహాల శెట్టిని చంపిందన్న నేరానికి - తన తల్లి అని ఎరుగకనే సాక్ష్యా ధారాలతో ఉరిశిక్ష విధిస్తాడు.

మతిహీనుడై దానయ్య పేరుతో చెప్పులు కుట్టుకుంటూఉండే మహారాజు, ఆదాసి నిర్దోషియని సాక్ష్యమిస్తాడు. మహారాణి రాజును గుర్తుపడుతుంది అతనిభార్య నంటుంది. దానయ్య గుర్తించక తన దారిన తాను పోతాడు.

సాగరయ్య మహారాజుకు మతికల్గిస్తానని రాణి రత్నాంగికి మాట ఇస్తాడు.

చిట్టచివరికి పూర్వస్మృతి కలిగిన మహారాజు తన భార్యను గుర్తించగలుగుతాడు. కాని, కుమారుడూ, కుమార్తె ఎదురుగాఉండి కూడా - చిన్నతనంలోచూసిన తన బిడ్డలను గుర్తించక "విజయా! సుగుణా!" అని తపించిపోతాడు. పసిప్రాయంలో దూరమై మారు పేర్లతో పెరిగిన సాగరయ్య, రంజని - తమ తల్లి దండ్రులను గుర్తించలేక నిలబడిపోతారు.

కంటికీ మింటికీ ఏకధారగా విలపిస్తున్న రాజదంపతులకు తమ బిడ్డలెవరో ఎలా తెలుస్తుంది ?

విధివిలాస మెలాఉందో ?

నవరస భరితంగా తయారైన యీ చిత్రం

వెండితెరపై చూడండి.

★

పాటలు

—o—

రచన : వేటూరి పాడినవారు : పి. సుశీల

శ్లోకం

లక్ష్మీ మహీ తదనురూప, నిజానుభావ !
నీలాదిదివ్య మహిషీకర పల్లవానామ్,
ఆరుణ్య సంక్రమణతః కిలసాంద్రరాగా!
శ్రీ వేంకటేశచరణౌ-శరణం ప్రపద్యే-

పాట 2

రచన : వేటూరి పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

ఏలోకాన - ఎవరైనా
జవదాటలేరు - విధివ్రాత;
ఏ నిముసాన - ఏమేమి జరుగునో
తెలియజాలము - విధివిలాసము! ॥ఏలోకాన॥
ప్రజలను నడిపే యువరాజు - తాపడవను నడిపేనా !
అతి సుకుమారి రాజకుమారి - కాలికిగజ్జెలు కట్టేనా !
దిక్కూ మొక్కూ లేని అభాగ్యుడు - దివ్యభోగములు
పొందేనా !
పతినెడబాసి - బ్రతుకేరోసి - పిల్లలకై విలపించేనా !
పిల్లలకై విలపించేనా ॥ఏలోకాన॥

పాట 3

రచన : వేటూరి పాడినవారు : ఎస్. జానకి, లత

జయంతి : నచ్చినవాడూ - మనసిచ్చినవాడూ
నీచెంతచేరి లాలిస్తే - ఏమౌతుందే పిల్లా ?
గిరిక : అబ్బబ్బా ! ఒళ్ళుఝల్లుమంటుంది.
ఆహాయీ - అనుభవించమంటుంది ॥నచ్చిన॥

జయంతి కొంటెచూపులతో - కవ్వించిచూస్తుంటే
చిలిపిచేష్టలతో - ఏదోచేస్తుంటే
కొంటెచూపులతో - కవ్వించి చూస్తుంటే
చిలిపిచేష్టలతో - ఏదోచేస్తుంటే
కథలే - ఏవోఏవో తెలిపీ -
కనులా - ఏదో మత్తుగొలిపీ!
నీ బుగ్గమీద చిటికేస్తే ఏమౌతుందే పిల్లా!
గిరిక : మౌనమే - కట్టుతెంచుకుంటుంది.
మోహమే - గట్టుదాటి పోతుంది ॥నచ్చిన॥
జయంతి : జాజిపందిటిలో - చాటుకురమ్మంటే
మెల్ల మెల్లంగా మాటేవినమంటే ॥జాజి॥
తీరా అటూ ఇటూచూసీ -
తెరలే ఒకేసారి మూసీ -
బిగికౌగిటిలో బంధిస్తే - ఏమౌతుందే పిల్లా?
గిరిక : యవ్వనం - తృళ్ళితృళ్ళి పడుతుంది
జీవితం - పరవశించిపోతుంది ॥నచ్చిన॥

పాట 4

రచన : వేటూరి *పాడినవారు : ఎల్. ఆర్. ఈశ్వరి*

తాళం వేయాలి!
లోకం ఊగాలి!
కవ్వించే - నా ఆటలో!... ...
నా రూపులో - నా చూపులో
అమ్మమ్మ - అసలైన - కైపుంది
నా సొంపులో - నా ఒంపులో
అయ్యయ్యో - కనరాని - సొగసుంది.
పెదాలే - కదిపిస్తా
పదాలే - పాడిస్తా
నా ఆశే - మళ్ళీ - మళ్ళీ - కావాలనిపిస్తా ॥తాళం॥

నా కులుకతో - తళుకుతో
గుండెల్లో - గుబగుబలాడిస్తా !
నా నడకలో - నానడుములో
పరువాలే జెపజెప లాడిస్తా !
జేజేలు పలికిస్తా
జోహారు చేయిస్తా !
తాతయ్యలచేతకూడ - ఈలలువేయిస్తా ॥తాళం॥

పాట 5

రచన : వేటూరి

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం అండ్
ఎస్. జానకి

జయంతి : కాదులే - కలకాదులే
ఔనులే నిజమౌనులే !
నీవు నారాజువే ... ...
నేను నీదాననే ... ...
దరిచేరగా - తమిదీరగా
ఏమేమో - కావాలి !

సాగరయ్య : విరహాలలో - కెరటాలమై
తీరాలు చేరాలి !

జయంతి : మరుమల్లె వాన - పూ పొదరింటిలోన
మైమరచి - పోవాలి.

సాగరయ్య : అపురూపమైన - నీ అణువణువులోన
అందాల శిఖరాలు - చూడాలి. ॥కాదులే॥

సాగరయ్య : ప్రణయానికే - జయమౌననీ !
లోకాన - చాటాలి.

జయంతి : గగనానికీ - ఈ భూమికీ
వంతెనలు - వేయాలి !

సాగరయ్య : ప్రియమైనయోగం - తీయని తేనెభోగం
వరమేను - అనురాగం
జయంతి : మనసారవలచి - తావలపించుకొను శే
ఇలలోన - ఘనరాజయోగం ! ॥కాదులే॥

పాట 6

రచన : వేటూరి   పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం అండ్ వి. సుశీల

నాట్యాచారి : సురుచిర సుందరహాసా !
సుమధుర గానవిలాసా !
రారా ! రసికావతంసా !
నా ! మానసరాజ హంసా !
రంజని : రావేలా - రసకేళీలోలా !
రారా - తీయనివేళా !
రంజని : నా మదిలో - వసంతాలు పూచే !
కోరికలా - తరంగాలు లేచే !
నీ తలపే - నీ పిలుపే !
కవ్వించి - నవ్వించి - ఆడించే ? ॥రారా॥
రంజని : సాగెనురా - సరాగాల జోలా !
ఆగదురా - ఈ విరహాలజ్వాలా !
బాలనురా - బేలనురా -
జాగేల - ఈ వేళ - గోపాలా ! ॥రారా॥

పాట 7

రచన వేటూరి   పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

ఏలోకాన - ఎవరైనా
జవదాటలేరు - విధివ్రాత !
ఏ నిముసాన - ఏమేమి జరుగునో
తెలియజాలము విధివిలాసము !

చేయనినేరం తలపైమోసి – చెల్లికితోడై నిలచేనా !
విధినెదిరించి – సకలమువిడిచి – మతివిహీనుడై తిరిగేనా !
అన్నపూర్ణగా – అలరినతల్లి – అయోధ్యాదాసిగ బ్రతికేనా !
ఎందుకు ఈ పరిశోధనా – ఏనాడు కలుగునో నీకరుణా !
ఏనాడుకలుగునో నీ కరుణా ॥ఏలోకాన॥

పాట 8

రచన : వీటూరి — పాడినవారు : లత

రావోయీ ! నిన్నేపిలిచాను
నీకైవేచాను
యుగయుగాల నిదాననేను
యుగయుగాల నిదాననేను
రావోయీ ! రసపాయీ !
రసపాయీ ! రసపాయీ !
వేకువచూడని – రేయిని నేనూ
రేకులువీడని పూవును నేను
మోహాలా – మెరుపునురా !
వలపులజ్వాలనురా !
రా ! రా ! రా ! ॥రావోయీ॥
నీజాడ నడిచే నీడను నేను
ఏనాటికైనా వీడను నేను
తెలియగరాని గాధనురా !
తీయనిబాధనురా !
రా ! రా ! రా ! ॥రావోయీ॥

పాట 9

రచన : రాజశ్రీ

పాడినవారు : పి. బి. శ్రీనివాస్ అండ్ ఎస్. జానకి

రంజని : ఈ సమయం
ఏమిటో ఈ మైకం
వానకి చిలిపితనం
చినుకులే చిలికెను చల్లదనం
మనసులో రేగెను వెచ్చదనం ॥ఈ సమయం॥

చంద్రశేఖరుడు : కురిసేవానలోన – ఒక
వింత వేడి దాగుంది.
ఆ వేడి నిన్ను నన్నూ – విడ
రాని జంట కమ్మంది ॥విడ॥
తెలిసినవి నీలో కోరికలూ
చెలి వగలు నీకే కానుకలూ ॥తెలిసి॥
॥ఈసమయం॥

రంజని : నేనే మేఘమైతే – చిరు
గాలిగ చెంతకు చేరేవు
చల్లగ మెల్లగ తాకి – విరి
వానగ కరిగించేవు
నను వానగ కరిగించావు
కరిగినది నీమది నాకోసం
మారనిది మన ఈ అనుబంధం ॥కరి॥
॥ఈసమయం॥

శుభం

తా రా గ ణ ం

కాంతారావు, రామకృష్ణ
రాజనాల, సత్యనారాయణ
రాజబాబు. బాలకృష్ణ
గణేష్, ప్రభాకరరెడ్డి
బి. ఎ. శేషయ్యానాయుడు
కోళ్ళసత్యం, కాకరాల
ఏడిద నాగేశ్వరరావు

రాజశ్రీ
గీతాంజలి, మీనాకుమారి
పుష్పకుమారి, రాధాకుమారి
రమాదేవి, మోహన
సురేఖ, లక్ష్మీకాంతమ్మ
వీణావతి, సుశీలాప్రసాద్
జ్యోతిలక్ష్మి

గెస్టుఆర్టిస్టు : సు క న్య

విడుదల :

ఆంధ్ర : అ ప రా జి త ఫి లిం స్
నైజాం : శ్రీ బా లా జి పి క్చ ర్సు
సీడెడ్ : జ య ల క్ష్మి పి క్చ ర్సు

శ్రీ రామకృష్ణా ప్రింటింగ్ వర్క్సు, విజయవాడ-3 (ఫోన్ : 4062)